# ఘనంగా మొహరం పండుగ..గ్రామాల్లో పీర్ల ఊరేగింపు..

**శామీర్‌పేట ఉమ్మడి మండలంలో ముస్లీంలు, హిందువుల కలయికకు మొహరం ప్రతీక**

**శామీర్‌పేట, జూన్ 26, ప్రభాతవార్త:** శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో మోహరం పండుగను సాంప్రదాయ బద్దంగా ముస్లీంలతో పాటు హిందువులు కూడ పాల్గొని ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల్లో, మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లోనూ మొహరం పండుగను ముస్లీంలతో పాటు హిందువులు కూడ పాల్గొని జరుపుకున్నారు. మొహరం పండుగ సందర్భంగా వారం రోజుల నుంచి పీర్లను నిలబెట్టి మొహరం రోజున పీర్లను లేపటం గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించటం జరుగుతుంది. ఈ క్రమంలో గ్రామాల్లో పీర్లను ఊరేగింపు నిర్వహించారు. అయితే మమ్మద్ ప్రవక్త మనుమలు హసన్, హుస్సేన్‌ల త్యాగానికి గుర్తుగా మొహరం పండుగను జరుపుకోవటం జరుగుతుందని, పీర్లను వారం రోజుల పాటు నిలబెట్టి మొహరం రోజున లేపటం జరుగుతుంది. పురవీధుల్లో పీర్లను ఊరేగించటంతో గ్రామాల్లోని ముస్లీం సోదరులు, హిందువులు కూడ



శామీర్‌పేటలో మొహరం పండుగ సందర్భంగా పీర్ల వద్ద ప్రార్థనలు చేసిన దృశ్యం



.బాబగూడలో మొహరం పండుగ సందర్భంగా పీర్ల ఊరేగింపు జరిగిన దృశ్యం

మొహరం సందర్భంగా పీర్లకు దట్టీలు కట్టటం, పాతియాలు ఇచ్చి మొక్కులు తీర్చుకోవటం జరిగింది. కొందరు హిందువులు పకీర్లుగా మారి మొహరం పండుగను సాంప్రదాయ బద్దంగా జరుపుకుంటారు. పలు గ్రామాల్లో మొహరం పండుగను పురస్కరించుకుని హాల్వాలు ఏర్పాటు చేసి హిందువులు కూడ ఆశన్న, ఊశన్నల పేరున ఆటపాటలతో హాల్వా ఆడటం అందరిని ఆకట్టుకుంటుంది. పూర్వం నుంచి మొహరం పండుగ ముస్లీంలతో పాటు హిందువులు కూడ జరుపుకోవటం మొహరం ప్రతీకగా చెప్పవచ్చు. మొహరం పండుగను పురస్కరించుకుని ఇళ్ల వద్దకు వచ్చిన పీర్లకు దట్టీలు కట్టి, పాతియాలు ఇవ్వటం, మలీదముద్దలు ఎక్కించి పాతియాలు ఇప్పించటం ఆనావాయితీగా వస్తుంది. శుక్రవారం గ్రామాల్లో మొహరం పండుగను సాంప్రదాయబద్దంగా అందరు పాల్గొని ఘనంగా జరుపుకున్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# శంషాబాద్-షాబాద్ రహదారి పనులు పూర్తి చేయాలి

- రోడ్డుపై బైఠాయించి భారీ ధర్నా
- ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి రెండు సంవత్సరాలు అవుతుంది
- పనులు పూర్తి చేయకపోతే మరింత ఉద్యమిస్తాం

**శంషాబాద్ జూన్ 26,ప్రభాతవార్త:** శంషాబాద్ నుండి షాబాద్ వరకు రెండు లైన్ల రహదారిని నాలుగు లైన్లుగా విస్తరించేందుకు నవంబర్ 2024లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు పూర్తి కాలేదని పలువురు నాయకులు పేర్కొన్నారు. రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నర్కుడ గ్రామంలో పలువురు నాయకులు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దాదాపు రెండు సంవత్సరాలు గడిచినా రహదారి పనులు పూర్తికాక, కొంత మేర మాత్రమే నిర్మాణం చేసి మిగిలిన భాగాన్ని వదిలివేయడంతో ప్రజలు, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నర్కుడ గ్రామ యువత రాజకీయ పార్టీలకు అతీతంగా ఇది కేవలం నర్కుడ గ్రామ సమస్య మాత్రమే కాదని, శంషాబాద్ నుండి షాబాద్ వరకు ప్రయాణించే ప్రతి ఒక్కరి సమస్యగా భావించి గ్రామ ప్రజలతో కలిసి నర్కుడ హనుమాన్ దేవాలయం వద్ద నిరసన చేయడం జరిగిందని పేర్కొన్నారు. బూర్కుంట సతీష్ మాట్లాడుతూ, అసంపూర్తిగా ఉన్న రహదారి కారణంగా ప్రతిరోజూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఆటోల్లో ప్రయాణించే వారు, ద్విచక్ర వాహనదారులు, ఇతర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ స్పందించి రహదారి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. అలాగే, పది రోజులలోగా పనులు ప్రారంభించి పూర్తి చేసే చర్యలు తీసుకోకపోతే మరింత పెద్ద ఎత్తున ప్రజలతో కలిసి ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ రహదారిని తక్షణమే పూర్తి చేసి ప్రయాణికులకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ మరియు శంషాబాద్ మండల్ మాజీ జెడ్పీటీసీ బూర్కుంట సతీష్ అన్న, బీజేపీ నాయకులు నానవల్ల కుమార్ యాదవ్, టీఆర్ఎస్ నర్కుడ గ్రామ అధ్యక్షుడు మహేష్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ లింగం శ్రీశైలం, మంకాల వినోద్, చీఫ్ సెక్రటరీ చెంగలి సాయికృష్ణ, బీసీ సెల్ అధ్యక్షుడు గాజుల సతీష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రమోద్, వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, మహేష్ తోట, బీజేపీ నాయకులు మహేష్ గౌడ్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు బూర్కుంట నాగేష్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాసియా రాక్‌బాల్ టోర్నమెంట్‌కు భారత జట్టులో గోపాల్ యాదవ్‌కు చోటు




క్రీడాకారులు గోపాల్ యాదవ్

**మేడ్చల్, జూన్ 26, ప్రభాతవార్త :** నేపాల్ రాజధాని ఖాట్మండులో జూన్ 27 నుండి ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక మొదటి దక్షిణాసియా రాక్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొనే భారత జాతీయ జట్టుకు మేడ్చల్ మండలంలోని పూడూరు గ్రామ యువకుడు గోపాల్ యాదవ్ ఎంపికయ్యాడు.

ఇటీవల దేశవ్యాప్తంగా నిర్వహించిన రాక్‌బాల్ క్రీడా ప్రదర్శనలు, ప్రతిభ ఆధారంగా జాతీయ సెలెక్టర్లు ఆయనను ఈ టోర్నమెంట్‌కు ఎంపిక చేశారు. కాగా అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం పట్ల గోపాల్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. రాక్‌బాల్ క్రీడలో భారతదేశం తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి, దేశానికి కీర్తిప్రతిష్టలు తీసుకురావడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన గోపాల్ యాదవ్‌ను గ్రామ ప్రజలు అభినందించారు.

# గంజాయి పట్టివేత

**ఇద్దరు నిందితుల అరెస్టు**

**మేడ్చల్, జూన్ 26, ప్రభాతవార్త :** గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరి నిందితులను అదుపులోకి తీసుకుని గంజాయిని మేడ్చల్ పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న సమాచారం మేరకు మేడ్చల్ సమీపంలోని కండ్లకోయ ఓఆర్ఆర్ జంక్షన్ వద్ద ధృవ కళాశాల రోడ్డు సమీపంలో మేడ్చల్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో అనుమానం వచ్చిన ఇద్దరు వ్యక్తులను పట్టుకుని పరిక్షించగా వారి వద్ద గంజాయి లభించింది. మహారాష్ట్రలోని జాల్నా జిల్లాకు చెందిన సచిన్ సంతోష్ జాదవ్ నితిన్ ఆకాష్ (24), రాజేష్ మాధవ్ చౌదరి (22)లను అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న 5.849 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారి ఉపయోగించిన ఒక మొబైల్ ఫోన్‌ను సీజ్ చేశారు.కాగా నిందితులు ఈ గంజాయిని ఒడిశా నుండి కొనుగోలు చేసి, అక్రమంగా విక్రయించడానికి మేడ్చల్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# ఆడుకుంటూ అనంతలోకాలకు..

**ట్రాక్టర్ కేజ్ వీల్ పడి మూడేళ్ల చిన్నారి దుర్మరణం**

**ఇబ్రహీంపట్నం, జూన్ 26, ప్రభాతవార్త :** ఆడుకుంటూ ఉన్న ఓ చిన్నారిని ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కేజ్ వీల్ బలితీసుకుంది. కేజ్ వీల్ ఒంటిపై పడటంతో మూడేళ్ల బాలిక అక్కడికక్కడే మృతి చెందిన విషాద సంఘటన ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తులేకలాన్ గ్రామంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన జక్కుల లింగం, మాధవి దంపతుల కుమార్తె అభినామి (3) ఉదయం తన ఇంటి పక్కన నిలిపి ఉంచిన ట్రాక్టర్ వద్ద ఆడుకుంటోంది. ఈ క్రమంలో పక్కనే ఉంచిన భారీ ఇనుప చక్రం కేజీవిల్ ప్రమాదవశాత్తు ఒక్కసారిగా పాపపై పడింది. తీవ్ర గాయాలు కావడంతో చిన్నారి అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. కళ్లముందే ఆడుకుంటూ ఉన్న కూతురు క్షణాల వ్యవధిలో శవమై కనిపించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనతో తులేకలాన్ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# నిరక్ష్యపు డ్రైవింగ్‌తో యువకుడు మృతి..

**శంషాబాద్, జూన్ 26, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన శంషాబాద్ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ నరేందర్ రెడ్డి వివరాల ప్రకారం...శుక్రవారం మధ్యాహ్నం పాతబస్తీకి చెందిన అమనుల్లా ఖాన్ (24) తన స్నేహితుడు మొహమ్మద్ తాయోసిఫ్ (26) నడుపుతున్న ఏపీ 12ఎల్ 5451 నంబర్ గల ద్విచక్ర వాహనంపై జేపీ దర్గా, కొత్తూరు వైపు వెళ్తుండగా ఎన్‌హెచ్44లో మదనపల్లి గ్రామ పరిధి శనేశ్వరం ఆలయం సమీపంలో ప్రమాదానికి గురయ్యారు.

తాయోసిఫ్ ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా, నిరక్ష్యంగా నడపడంతో రోడ్డుకు ఎడమవైపు ఉన్న సిమెంట్ దిమ్మెను ఢీకొట్టింది. దీంతో వెనుక కూర్చున్న అమనుల్లా ఖాన్ రోడ్డుపై పడిపోవడంతో ఛాతీ భాగంలో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో బైక్ నడుపుతున్న తాయోసిఫ్‌కు కూడా ఎడమ కాలుకు గాయాలయ్యాయి. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు, ప్రమాదానికి కారణమైన ద్విచక్ర వాహనదారుడు మొహమ్మద్ తాయోసిఫ్‌పై శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మాదక ద్రవ్యాల మహమ్మారిని తరిమికొడదాం

**యువతకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపు**

**వికారాబాద్, జూన్ 26, ప్రభాత వార్త:** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కె రన్‌ను తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. బ్లాక్ గ్రౌండ్ నుంచి ఎంఆర్పీ చౌరస్తా వరకు సాగిన ఈ పరుగులో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబ వ్యవస్థను, సమాజాన్ని, దేశ ఆర్థిక పరిస్థితిని తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అనేది ఒక ప్రమాదకరమైన మహమ్మారి అని, సరదాగా మొదలై వ్యసనంగా మారి జీవితాలను సర్వనాశనం చేస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువత ఇటువంటి సాలెగూడు లాంటి డ్రగ్స్ ఊబిలో చిక్కుకోవద్దని సూచించారు. కుటుంబంలో ఒక్కరు డ్రగ్స్‌కు బానిస అయినా ఆ వ్యక్తితో పాటు కుటుంబం మొత్తం ఆర్థికంగా, సామాజికంగా చిన్నాభిన్నం అవుతుందని, అనారోగ్యం పాలవుతారని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన యువతకు





పిలుపునిచ్చారు.

సమాజంలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని స్పీకర్ కోరారు. తమకు తెలిసిన వారు ఎవరైనా డ్రగ్స్ వాడుతుంటే వారికి కౌన్సెలింగ్ ఇచ్చి, సరైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యాసంస్థలు, సంబంధిత శాఖలు సమన్వయంతో మరింత విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజు గూటూరు తదితర అధికారులు మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను, వాటి నివారణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. అనంతరం, అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు స్పీకర్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహా రెడ్డి, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రమాద బీమా పథకానికి సిఎంకు కృతజ్ఞతలు

**కడ్తాల్, జూన్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు రామారావు అధ్యక్షతన కడ్తాల్ మండలం మైసిగండి లోని ఎం ఆర్ జి గార్డెన్‌లో జరిగింది.

రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో గెజిటెడ్ అధికారులు హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పెండింగ్ పదోన్నతులు, సర్వీస్ రూల్స్ సవరణ, డిఎ బకాయిల చెల్లింపు తదితర డిమాండ్లపై చర్చించారు.

ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డిమాండ్ల సాధనకు భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా మని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమాద బీమా పథకం ప్రారంభించినందుకు సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ సంఘం ఆఫీసర్లు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కెటిఆర్,సబితాఇంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు

# ఫ్లెక్సీ వివాదం రాజకీయ వర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తత

**..పరస్పర ఆరోపణలతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు**

**..ఎంఎల్‌సి, ఎమ్మెల్యే పోన్లతో ఎటు తేల్చని పోలీసులు !**

**....పెద్దేముల్ పోలీస్‌స్టేషన్‌కు చేరిన మంబాపూర్ ఫ్లెక్సీ పంచాయతీ**

**పెద్దేముల్, జూన్ 26, ప్రభాతవార్త:** ఫ్లెక్సీ వివాదం చిలికి చిలికి రాజకీయ వర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తతగా మారింది. ఒకరిపై ఒకరు పరస్పర ఆరోపణలు చేసుకోవడంతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో గురువారం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి పూజ కార్యక్రమానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి హజరయ్యారు. ఇట్టి సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే ఫ్లెక్సీని కోటపల్లి మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి మంబాపూర్ చౌరాస్తాలో ఏర్పాటు చేసారు. అయితే శుక్రవారం ఉదయం అట్టి ఫ్లెక్సీని గ్రామ పంచాయతీ కార్మికులు తొలగిస్తుండగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎల్లప్ప చూసి అడ్డుకున్నాడు. తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఫ్లెక్సీని ఎందుకు తొలగిస్తున్నావని కార్మికులను ప్రశ్నించగా గ్రామ సర్పంచ్ భర్త యాలటి శ్రీనివాస్ తొలగించమని చెప్పాడని బదులిచ్చారు. దీంతో ఇట్టి విషయాన్ని ఎల్లప్ప ఎస్.నారాయన్‌రెడ్డి తదితరులకు తెలుపగా వారు సంఘటన స్థలానికి చేరుకొని యదావిధిగా ఫ్లెక్సీని ఏర్పాటు చేసి అనంతరం పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక ఎస్ఐ ప్రశాంత్‌వర్ధన్ తన సిబ్బందితో మంబాపూర్ గ్రామానికి చేరుకొని విషయాలను తెలుసుకున్నారు. ఫ్లెక్సీ తొలగింపుకు కారకులైన వారందరు పోలీస్‌స్టేషన్‌కు రావాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఇరువర్గాల సందడితో పోలీస్‌స్టేషన్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తాండూరు రూరల్ సిఐ ప్రవీన్‌కుమార్‌రెడ్డి పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఇందుకు సంబందించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సర్పంచ్ భర్త యాలటి శ్రీనివాస్ సైతం గ్రామానికి చెందిన నారాయన్‌రెడ్డితో పాటు ఆయన వర్గీయులు తనను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పోలీసులకు పిర్యాదు చేశారు. ఒక వర్గం నుంచి ఎంఎల్‌సి పోన్, మరో వర్గం నుంచి ఎమ్మెల్యే పోన్లు రావడంతో పోలీసులు ఏమీ చేయాలో తోచక తలలు పట్టుకున్నారు.

ఎమ్మెల్యే ఫ్లెక్సీని తొలగించడం అత్యంత బాధకరం : మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి

తమ పార్టీ ఎమ్మెల్యే ఫ్లెక్సీని తొలగించడం అత్యంత భాదకరమని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రుద్రారం మహిపాల్‌రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు కాని, ఇలాంటి చర్యలు రాజకీయ సంస్కృతికి విరుద్దమని అన్నారు. ఈ ఘటన వెనుక ఉన్న వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు పరస్పర గౌరవాన్ని కాపాడే విధంగా వ్యవహరించాలని అన్నారు. చట్టాని చేతుల్లోకి తీసుకునే వారిని ఎవరైన సరే ఉపేక్షించకూడదని అన్నారు. ఫ్లెక్సీ తొలగింపే కాకుండా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న యాలటి శ్రీనివాస్‌పై తగిన చర్యలు తీసుకోవాలని మండలపార్టీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి పిర్యాదులో పేర్కొన్నారు.






# పేదల భూములను లాక్కుంటున్న ప్రభుత్వం

**పరిగి టౌన్, 26 జూన్ ,ప్రభాతవార్త :** అసైన్డ్ భూములకు పట్టాలిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి భూములనే లాక్కొని పారిశ్రామిక వాడలకు కట్టబెడుతోందని ఇది ఎంతవరకు న్యాయమని భరోసా కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పరిగి పట్టణంలో సర్‌పై భారాస శ్రేణులకు కేటీఆర్ దిశా నిర్దేశం చేశారు. మాజీ మంత్రి సబితా రెడ్డి కోడంగల్ పరిగి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి మెతుకు ఆనంద్ కొప్పుల మహేష్ రెడ్డి, కార్యక్రమం ఇంచార్జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. సర్ కార్యక్రమంపై పార్టీ నాయకులు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. రాబోయేది భరోసా ప్రభుత్వమని కార్యకర్తలకు అధిక ప్రాధాన్యతను ఇస్తామని వారికి తగిన గుర్తింపు కార్డులను కూడా జారీ చేస్తామని చెప్పారు. వాటి ఆధారంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అర్హులైన పేదలకు పథకాలను అందించడంలో కీలక పాత్ర పోషించవచ్చని కేటీఆర్ సూచించారు.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని చెప్పిన నేటికీ దాన్ని అమలు చేయడం లేదని రైతుబంధును ఎగ్గొడుతుందని తద్వారా రైతులను ఇబ్బందులు గురిచేస్తున్నట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు. పారిశ్రామిక వాడల పేరుతో పేద దళిత బిసి ఎస్టి వర్గాల రైతుల నుంచి భూములను అన్యాయంగా లాక్కుంటుందని దీన్ని ఎదిరించిన పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దురాగాతాలను ప్రజలు గమనిస్తున్నారని తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. భారత కార్యకర్తలు నాయకులు సమన్వయంతో గ్రామాల్లో పనిచేయాలని ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పవలసిన అవసరం ఉందని సూచించారు. కార్యక్రమంలో కుల్కచర్ల దోమ, పరిగి, పుడూర్ మండలాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## బోయిన్‌పల్లిలో ఘనంగా మొహర్రం వేడుకలు

**కంటోన్మెంట్, జూన్ 26 ప్రభాతవార్త:** మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం బోయిన్‌పల్లి, కడక్‌పుర దర్గా వద్ద నిర్వహించిన వేడుకల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, సీనియర్ కాంగ్రెస్ నేత ముప్పిడి మధుకర్‌లు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్బాల యుతంలో హజ్రత్ హిమామ్‌హుస్సేన్ అనుచరులు సత్యం కోసం ప్రాణాలర్పించారని, వారి గుర్తుగా పిరీలను ఊరేగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చోటు, మౌలా, సులేమాన్,ముఖేష్ యాదవ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి శర్బత్‌ను పంపిణీ చేశారు.

## భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు



జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎజి కాలనీలో మొహర్రం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నవీన్‌యాదవ్

**జూబ్లీహిల్స్, జూన్ 26, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ నియోజకవర్గాల్లో మొహర్రం వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఖైరతాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ విజయారెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మొహర్రం శుభాకాంక్షలు తెలియజేస్తూ సామరస్యం, సోదరభావం, శాంతి సౌభ్రాతృత్వాలను కాపాడాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో ముస్లింలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి చీఫ్ పర్యటనను విజయవంతం చేయాలి



సమావేశానికి హాజరైన బిజెపి పార్టీ శ్రేణులు

**దుండిగల్, జూన్ 26, ప్రభాతవార్త :** బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ఈ నెల 28న నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న బూత్ అధ్యక్షుల సన్నాహక సమావేశానికి హాజరవనున్నారని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వర్ చారి తెలిపారు. శుక్రవారం దుండిగల్ సర్కిల్ బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు రానున్న ఎన్నికలకు కార్యకర్తలను సిద్ధం చేయడంలో ఈ సమావేశం కీలకంగా నిలుస్తుందన్నారు. ప్రతి డివిజన్‌లోని నాయకులు తమ పరిధిలోని కార్యకర్తలను సమన్వయం చేసుకుని భారీ సంఖ్యలో హాజరయ్యేలా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు మల్లేష్ యాదవ్, రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు వెంకటేష్ నాయక్, శ్యామ్‌రావు, శ్రీనివాస్ యాదవ్, సీతారాం రెడ్డి, ఆకుల విజయ్, ఎంబరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రు. 78వేల ఆర్థిక సాయంతో ప్రాణదానం

**కుత్బుల్లాపూర్, జూన్ 26 ప్రభాతవార్త:** అసలే పేదరికం. అపై క్యాన్సర్ మహమ్మారితో సతమతమవుతూ ప్రాణాలు అరచేతితో పెట్టుకుని చికిత్స పొందుతున్న మహిళకు మేమున్నామని కుత్బుల్లాపూర్ యాదవసంఘం చేయూతనిచ్చింది. కుత్బుల్లాపూర్ సుభాష్ నగర్‌కు చెందిన సరితాయాదవ్ కొన్నేళ్లుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆర్థిక స్థోమతలేక వ్యాధి రోజురోజుకు పెరుగుతూ తీవ్ర మనోవేదనకు గురవుతుంది. ఆపదలో కాన్సర్ చికిత్సకు అవసమైన వ్యయంలో కొంత భాగంగా రూ.లు.78000 ఆర్థిక సహాయం ఆసుపత్రికి అందజేసి భరోసా ఇచ్చింది. కుత్బుల్లాపూర్ గోకుల యాదవసంఘ అధ్యక్షులు లగ్గాల వెంకట్‌రావు తనవంతు ఆర్థిక సహాయంగా రు.లు. 30.000లను అందజేయడంతోపాటు తనసంఘ ప్రతినిధుల ముందుకు విషయం తీసుకువచ్చారు. మానవతా దృక్పధంతో స్పందించిన యాదవసంఘ ప్రతినిధులు వేల్పూరి శ్రీనివాసరావు యాదవ్ ,సురేశ్‌యాదవ్, అశోక్‌యాదవ్, శివ నాగరాజు యాదవ్‌లు రులు ఐదువేల చొప్పున సహాయంచేయగా, వెంకటేశ్వర్లు యాదవ్, తిరుమలరాజు యాదవ్, కుక్కల శ్రీనివాసరావు యాదవ్, శివప్రసాద్‌యాదవ్‌లు ఒక్కొక్కరు రు.లు. మూడువేల రూపాయలచొప్పున ఆర్థిక సహాహం చేయగా, గుండ్లపల్లి మాల్యాద్రియాదవ్, గాజుల శ్రీనివాస్‌యాదవ్, తిక్కా శ్రీనివాస్‌యాదవ్, రంగనాథ్‌యావ్, పల్లపోతు రాముడు యాదవ్, జె.వి.ఎన్. కృష్ణయాదవ్, బెనర్జియాదవ్‌లు తలా ఒక రెండువేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని జీడిమెట్ల లోని కోణార్క్ ఆసుపత్రి వర్గాలకు అందజేసి ఆపరేషన్‌కు సహకరించారు. ప్రత్యేక సహకారంగా శ్రీనివాస్‌గౌడ్ ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేయగా రాజారావు వెయ్యిరూపాలను సహాయంచేసి ఆదుకున్నారు. సాటిమనిషి ఇబ్బందుల్లో వుంటే తామున్నామని ఎవరికివారు తోచినంద ఆర్థిక సహకారం అందించిన కుత్బుల్లాపూర్ గోకుల యాదవసంఘ ధాతృత్వం ప్రేరణగా నిలిచింది.



జీడిమెట్ల కోణార్క్‌ఆసుపత్రిలో క్యాన్సర్ వాధిచికిత్సపూర్తయి కోలుకుంటున్న సరితాయాదవ్

## ఆత్మరక్షణకు కరాటేనే ఆయుధం



శిక్షణ పొందిన వారిని సర్టిఫికెట్లు ప్రధానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి ,జూన్ 26, ( ప్రభాతవార్త ) :**

గాంధీనగర్ డివిజన్ చిక్కడపల్లి వివేక్‌నగర్‌లోని జనతా పార్కులో రుద్రమదేవి షోటోకాన్ కరాటే సెల్ఫ్ డిఫెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు సందర్భంగా శిక్షణ పొందిన చిన్నారులకు శుక్రవారం సర్టిఫికెట్లు అందజేశారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్ కుమార్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేసి మాట్లాడుతూ కరాటే శిక్షణ ద్వారా పిల్లల్లో ఆత్మరక్షణ నైపుణ్యాలతో పాటు శారీరక దృఢత్వం, మానసిక ధైర్యం, క్రమశిక్షణ పెంపొందుతాయని అన్నారు.

యువతకు ఆత్మరక్షణ శిక్షణ అందిస్తూ సమాజానికి సేవ చేస్తున్న రుద్రమదేవి షోటోకాన్ కరాటే సెల్ఫ్ డిఫెన్స్ సంస్థను అభినందించారు. కరాటే మాస్టర్ కే. నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ ఎన్. లక్ష్మి ్మ, చీఫ్ ఎగ్జామినర్ డా. రవి, జి. నర్సింగ్, నిజాంభాయ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలి

**నిజాంపేట్, జూన్ 26, ప్రభాతవార్త :** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బండారి లేఔట్ డివిజన్‌లో నిజాంపేట్-బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీల మధ్య ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీఎం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ సభ్యుడు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ నివాస ప్రాంతాల మధ్యలో చెత్త డంపింగ్ చేయడం వల్ల తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని, దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

డంపింగ్ యార్డుకు ఆనుకుని మహిళా డిగ్రీ కళాశాల ఉండటంతో విద్యార్థినులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. కళాశాల ఆవరణలోనే చెత్త ఉన్నట్లుగా కనిపిస్తోందని, అడ్మిషన్ల కోసం వచ్చే విద్యార్థినులు కూడా వెనుదిరిగే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీల నుంచి నిజాంపేట్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీల వరకు రోడ్లపై చెత్త పేరుకుపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.



రోడ్డుపై పేరుకుపోయిన చెత్త

డంపింగ్ యార్డును వెంటనే అనుకూలమైన ప్రాంతానికి తరలించి, ప్రస్తుతం ఉన్న ప్రదేశాన్ని పూర్తిగా శుభ్రపరిచి పారిశుధ్య చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజారోగ్య పరిరక్షణ, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పి. స్వామి, తిరుపతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### తాకట్టు డబ్బులు కట్టించాడు..

## ఆభరణాలతో జారుకున్నాడు

**జూబ్లీహిల్స్, జూన్ 26, ప్రభాతవార్త:** తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలను విడిపించాలని నమ్మించి ఓ వ్యక్తి వి గోల్డ్ సంస్థను రూ.2 లక్షలు మోసం చేసిన సంఘటన పంజాగుట్ట ఠాణాలో చోటుచేసుకొంది. వివరాల్లోకి వెళితే.. సోమాజీగూడకు చెందిన డి. హరికృష్ణ అనే వ్యక్తి శ్రీనగర్‌కాలనీలోని బ్యాంక్ ఆఫ్ బరోడాలో 24.6 గ్రాముల బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టాడు. కాగా తనఖా పెట్టన నగలను తీసుకోలేని పరిస్థితిలో ఆయన ఖైరతాబాద్‌లోని విగోల్డ్ సంస్థను సంప్రదించి ఆభరణాలను విడిపించేందుకు సాయం కోరాడు. వి గోల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్న టిఏ సమీర్‌తో కలిసి హరికృష్ణ బ్యాంక్ ఆఫ్ బరోడాకు వెళ్లగా అక్కడ బ్యాంకు సిబ్బంది మొత్తం రూ. 2.05 లక్షలు చెల్లించాలని సూచించారు. హరికృష్ణ ఈ విషయాన్ని సమీర్‌కు తెలియజేశాడు. ఈ క్రమంలోనే హరికృష్ణ బ్యాంకుకు సంబంధించిన క్యూ ఆర్ కోడ్‌ను పంపాడు. వి గోల్డ్ సంస్థ అనుమతి ద్వారా సమీర్ రూ.2.05 లక్షలను అతని బ్యాంకు ఖాతాలో జమ చేశాడు. దీంతో బ్యాంకు అధికారులు తాకట్టు పెట్టిన నగలను తిరిగి ఇవ్వగా ఆభరణాలను తీసుకున్న హరికృష్ణ తాను మూత్ర విసర్జనకు వెళ్లి వస్తానని నమ్మించి సమీర్‌ను బురిడీ కొట్టించి అక్కడి నుంచి నెమ్మదిగా జారుకున్నాడు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన సమీర్ అతని కోసం వెదకగా కనిపించలేదు. ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండటంతో, ముందస్తు ప్రణాళిక ప్రకారమే మోసానికి పాల్పడి బంగారు ఆభరణాలతో పరారైనట్లు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు ఈ కేసును నమెదు చేసి పంజాగుట్ట ఠాణా పరిధిలోకి రావడంతో కేసును పంజాగుట్ట ఠాణాకు బదిలీ చేశారు.

## 12న తిరుపతిలో దక్షిణ భారత కురుమ సంఘం సమావేశం

**సైఫాబాద్, జూన్ 26 ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశం కురుబ, కురుమ, కురుంబన్, కురువన్, దంగర్ సంఘ సమావేశం జులై 12వ తేదీ పట్టణంలో జరుగుతుందని సంఘం తెలిపింది. ఈ సమావేశానికి దక్షిణ భారతదేశంలోని రాజకీయ నాయకులు, మేధావులు పాల్గొని ప్రసంగిస్తారని సంఘం అధ్యక్షుడు జబ్బల శ్రీనివాసులు, అధికార ప్రతినిధి కె.వి.చలపతి చెప్పారు. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా తమ కులస్తులు పది కోట్ల మంది ఉన్నారని, దక్షిణ భారతదేశంలో వివిధ పేర్లతో రెండు కోట్ల మంది ఉన్నారని, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 60 లక్షల మందికి ఉన్నారని తెలిపారు. కాగా ఉభయ తెలుగు రాష్ట్రాలో రాజకీయంగా తగినంత ప్రాధాన్యత లభించడం లేదని, నార్త్ ఇండియా, కర్ణాటక తదితర రాష్ట్రాలలో బిజెపి రాజకీయంగా ప్రాధాన్యత కల్పిస్తున్నదన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం కురుమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది, ఆదే విధంగా దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణలో గత ప్రభుత్వం కురుమ ఆత్మగౌరవ భవన్ ఏర్పాటుకు స్థలం, నిధులు కేటాయించడం జరిగిందని, ఆదేవిధంగా ఎపి , కర్ణాటక తదితర రాష్ట్రాలు కూడా కేటాయించాలని, తెలంగాణలో ఒక ఎమ్మెల్సీ, ఒక మంత్రి పదవిని కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న జబ్బల శ్రీనివాసులు

## ఆర్థిక సంస్కరణల మార్గదర్శి పివి

**చిక్కడపల్లి, జూన్ 26, ప్రభాతవార్త:** ప్రపంచీకరణ నేపథ్యంలో దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి నాటి ప్రధాని పి.వి.నరసింహారావు, ఆర్థిక నిపుణుడు మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక మంత్రిగా ఎంచుకుని సంస్కరణలను ధైర్యంగా అమలు చేసిన గొప్ప మార్గదర్శి అని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ కొనియాడారు. శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభ లో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 105వ జయంతి సభ అధ్యక్షుడు కళావిఎస్ జనార్ధన మూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన నాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ పీవీ నరసింహారావు బహుభాషా పండితుడని, అసాధారణ రాజనీతిజ్ఞుడని ఆయన అభివర్ణించారు. నాడు పార్లమెంట్‌లో తమ ప్రభుత్వానికి స్పష్టమైన మెజారిటీ లేకపోయినా, భిన్న సిద్ధాంతాలు కలిగిన ప్రతిపక్ష పార్టీలను సైతం తన చతురతతో మెప్పించి, ఐదేళ్లపాటు పూర్తి కాలం ప్రభుత్వాన్ని విజయవంతంగా నడిపించిన ఖిఅపర చాణక్యుడు పీవీ అని కొనియాడారు. ప్రముఖ గాయకుడు త్రినాథరావు, వికలాంగుల సంఘం జాతీయ నాయకుడు కొల్లి నాగేశ్వరరావు , గానసభ సంయుక్త కార్యదర్శి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.




ప్రసంగిస్తున్న రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ

## నిమ్స్‌లో రక్తనాళాల్లో గడ్డలను తొలగించే అత్యాధునిక చికిత్స

**జూబ్లీహిల్స్, జూన్ 26, ప్రభాతవార్త:** రక్తనాళాల్లో గడ్డలను తొలగించే అత్యాధునిక చికిత్స ద్వారా ఒక మహిళకు నిమ్స్ వైద్యులు విజయవంతంగా చికిత్స చేశారు. నిమ్స్‌లో ఈ తరహా చికిత్సను నిర్వహించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బయ్యారం గ్రామానికి చెందిన కొలిచెల్మ రజినీ(39)కి కాళ్లలోని లోతైన రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టే ఆరోగ్య సమస్య ఏర్పడింది. ఈ సమస్యకు సకాలంలో చికిత్స అందించకపోతే ఆ గడ్డ ఊపిరితిత్తులకు చేరి ప్రాణాపాయ పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉంటుంది. నిమ్స్ ఆసుపత్రికి వచ్చిన మహిళలకు ఈ చికిత్సలో ముందుగా రక్తం గడ్డకట్టిన ప్రాంతంలో ప్రత్యేక ఔషధాలను ప్రవేశ పెట్టి గడ్డను కరిగించారు. అనంతరం అత్యాధునిక పరికరం సహాయంతో గడ్డను పూర్తిగా తొలగించారు. దీంతో రక్తప్రసరణ సాధారణ స్థితికి చేరడంతో పాటు రోగి త్వరగా కోలుకునే అవకాశం లభించింది. అలాగే భవిష్యత్తులో కాళ్ల వాపు, నొప్పి వంటి దీర్ఘకాలిక సమస్యలు వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుందని వైద్యులు తెలిపారు. నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాహుల్ దేవరాజ్ మాట్లాడుతూ, ఈ చికిత్సకు అయ్యే సుమారు రూ.5 లక్షల వ్యయాన్ని ఆరోగ్యశ్రీ పథకం కింద పూర్తిగా ఉచితంగా అందించామని తెలిపారు. ఈ చికిత్సను విజయవంతంగా నిర్వహించిన రక్తనాళాల శస్త్రచికిత్స విభాగాధిపతి డా. సందీప్ మహాపాత్ర నేతృత్వంలోని వైద్య బృందంతో పాటు మత్తు వైద్య విభాగం, గుండె రక్తనాళాల పరీక్ష విభాగం, నర్సింగ్ సిబ్బంది, ఇతర అనుబంధ వైద్య సిబ్బందిని నిమ్స్ డైరెక్టర్ అభినందించారు.



చికిత్స పొందిన రజనీతో శస్త్రచికిత్స నిర్వహించిన నిమ్స్ వైద్యబృందం

## ప్రగతి నగర్‌లో డ్రైనేజీ సమస్యతో ప్రజల ఇబ్బందులు

### అధికారుల నిర్లక్ష్యంపై సిపిఐ ఆగ్రహం

**నిజాంపేట్, జూన్ 26, ప్రభాతవార్త :** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ డివిజన్ ఇంద్రన్న కాలనీలో గతవారం రోజులుగా డ్రైనేజీ పొంగి ప్రవహిస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలుమార్లు మున్సిపల్ అధికారులకు, సంబంధిత సిబ్బందికి ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలో పలు ప్రాంతాల్లో డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. శానిటేషన్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో పాటు మున్సిపల్ అధికారులు, వాటర్ బోర్డు అధికారుల మధ్య సమన్వయం లేకపోవడమే ఇటువంటి సమస్యలకు కారణమని ఆయన పేర్కొన్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంద్రన్న కాలనీలో డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



రోడ్డుపై పొంగి ప్రవహిస్తున్న డ్రైనేజీ నీరు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

## అలరించిన నైనిక కూచిపూడి నృత్య ప్రదర్శన

**నిజాంపేట్, జూన్ 26, ప్రభాతవార్త :** నిజాంపేట్‌లోని మల్లికార్జున స్వామి ఆడిటోరియంలో నిర్వహించిన చిన్నారి గొడవర్తి నైనిక కూచిపూడి నృత్య అరంగేట్రం కార్యక్రమం ఆహుతులను ఎంతగానో అలరించింది. సంప్రదాయ నృత్య వైభవాన్ని ప్రతిబింబించేలా సాగిన ఈ ప్రదర్శనకు కళాభిమానులు, ఆహ్వానితులు విశేషంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ సభ్యురాలు లయన్ ఎస్.పి. భారతి, డాక్టర్ బ్రహ్మశ్రీ జక్కా శ్రీకృష్ణ, నాట్య గురువు డాక్టర్ రామాదేవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం చిన్నారి నైనిక శివస్తుతి, భామకలాపం, తిల్లానా వంటి కూచిపూడి నృత్య రూపకాలను అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. తన హావభావాలు, అడుగుల సమన్వయం, భావ వ్యక్తీకరణతో చిన్న వయసులోనే మంచి ప్రతిభ కనబరిచింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు రిషిక, కార్తీక అందించిన సంగీత, వయోలిన్ వాయిద్య ప్రదర్శనలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వారి సంగీత విన్యాసాలు సభికులను అలరించాయి. కార్యక్రమం మొత్తం సాంస్కృతిక వాతావరణాన్ని తలపిస్తూ కళాత్మకంగా సాగింది. చిన్నారి నైనిక తల్లిదండ్రులు శ్రీనివాస్, దీపావతి కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు, ఆశీర్వదించిన పెద్దలకు, కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.



మహిళాలకు చీరెల పంపిణి చేస్తున్న మాజీ కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్, బిజెపి కార్యవర్గ సభ్యులు వి.పాండుయాదవ్‌లు

## గౌలిగూడలో చీరెల పంపిణీ...

**బేగంబజార్, జూన్ 26ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీరల పంపిణి భాగంగా గౌలిగూడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి మాజీ ఫ్లోర్‌లీడర్ గొంటి శంకర్‌యాదవ్,బిజెపి కార్యవర్గసభ్యులు వి.పాండుయాదవ్ మహిళా గ్రూపులకు చీరెలను అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



బాపూజీనగర్, అరుంధతీనగర్, సబర్మతినగర్ ప్రాంతాలలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు చీరెలను పంపిణీ చేస్తున్న గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బింగి సాయి కీర్త్

## మహిళాసాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**చిక్కడపల్లి జూన్ 26 ( ప్రభాతవార్త ) :** మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బింగి సాయి కీర్త్ స్పష్టం చేశారు. శుక్రవారం గాంధీనగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో శ్రేయస్సు సంక్షేమ పథకంలో భాగంగా శుక్రవారం బాపూజీనగర్, అరుంధతీనగర్, సబర్మతినగర్ ప్రాంతాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బింగి సాయి కీర్త్ ఆధ్వర్యంలో జరిగింది. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ ముషీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్ కుమార్ యాదవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అరవింద్ కుమార్ యాదవ్ ల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగభూషణం, బబ్లూ, కుమార్, గోపాల్‌తో పాటు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కార్పొరేషన్ ఛైర్మన్ సంఘ వెంకటరాజం, వైస్-ఛైర్మన్ లక్ష్మీనారాయణ, ప్రభుత్వ ఉద్యోగులు

## మేర కుల ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్

**సైఫాబాద్, జులై 26 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మేర కులస్తుల ప్రభుత్వ ఉద్యోగులు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో పాల్గొని నూతనంగా 'తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేర కులస్తుల వెల్ఫేర్ అసోసియేషన్'ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర మేర కార్పోరేషన్ ఛైర్మన్ సంఘ వెంకట రాజం, వైస్-ఛైర్మన్ మాడిశెట్టి లక్ష్మీనారాయణ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుస్తులందరిని ఒకే వేదికపైకి తీసుకురావడానికే ఈ అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే బాధ్యతతో కూడుకున్న హక్కులను సాధించుకోవడానికి, ఉద్యోగస్తుల మధ్య సమన్వయంతో కూడుకున్న సహకారం అందించుకోవడానికి, భావితరాల మేర కులస్తులకు సమాచారం ఇవ్వడానికి, దిక్సూచిగా ఉండటానికి ఉపయోగపడుతుందన్నారు. అసోసియేషన్ వ్యవస్థాపక కమిటీ ప్రతినిధులుగా మారిశెట్టి నవీన్‌కుమార్, రుద్రదంగిక రమేష్, కొత్తకొండ సుజాత, ఒడపల్లి ప్రసూనరాణి, గూడూరు కిరణ్, ఒదెల నరేందర్, బుర్ర సాయిబాబా, కొక్కు వినోద్ తదితరులు ఎన్నికైనారని వారు వివరించారు. ఈ మేరకు మేర కులస్తులకు సంబంధించిన వెబ్‌సైట్‌ను రాష్ట్ర ప్రభుత్వం సలహాదారు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు.

## వర్షాకాల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

**నిజాంపేట్, జూన్ 26, ప్రభాతవార్త :** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రగతినగర్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు నగేష్ ముదిరాజ్ కోరారు. ఈ మేరకు ఆయన ప్రభుత్వ అధికారులకు బహిరంగ లేఖ విడుదల చేశారు.వర్షపు నీరు నిలిచే ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం, కూలిపోయే ప్రమాదం ఉన్న చెట్లను గుర్తించి తొలగించడం, రోడ్లపై గుంతలను పూడ్చడం వంటి చర్యలను తక్షణమే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.అలాగే తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు కాలనీలు, అపార్ట్‌మెంట్ వాసులకు అధికారిక వాట్సాప్ గ్రూపుల ద్వారా ముందస్తు సమాచారం అందించాలని సూచించారు. ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్లాట్ యజమానులు తమ స్థలాలను పరిశుభ్రంగా ఉంచేలా అవగాహన కల్పించాలని కోరారు.కాలనీలు, అపార్ట్‌మెంట్‌లలో పరిశుభ్రత, పారిశుద్ధం, దోమల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి ప్రగతినగర్‌ను పరిశుభ్రమైన, సురక్షి తమైన, ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దాలని నగేష్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

## మహిళలకు ఇందిరమ్మ చీరెల పంపిణీ

**నిజాంపేట్, జూన్ 26, ప్రభాతవార్త:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బాచుపల్లి కౌసల్య కాలనీలో ద్వారక మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ మహిళల సంక్షేమం, సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతీ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి జరుగుతోందని, ఇందిరమ్మ చీరల పంపిణీ మహిళల్లో ఆనందంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో ప్రభుత్వం అండగా ఉంటూ సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ద్వారక గ్రామ అధ్యక్షురాలు ఇందిరా కడియాల, వైస్ ప్రెసిడెంట్ శ్రీదేవి, యశోద, ఆర్.పీ. కరుణ, ఆర్.పీ. జ్యోతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, స్థానిక మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




చీరెలు పంపిణీ చేస్తున్న కొలన్ హన్మంత్ రెడ్డి

## ఆర్‌పిఐ(ఏ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మేడి సతీష్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మేడి సతీష్‌కుమార్ నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం ఆర్‌పిఐ(ఏ) జాతీయ కార్యదర్శి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జ్ పేరం శివనాగేశ్వర రావుగౌడ్ నియామక ఉత్తర్వులను అందచేశారు. కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ సహాయమంత్రి, ఆర్‌పిఐ (ఏ) జాతీయ అధ్యక్షులు రాందేస్ అథవాలే ఆదేశాల మేరకు మేడి సతీష్‌కుమార్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించటం జరిగిందని పేరం శివనాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగ ప్రధాన శిల్పి, భారతరత్న డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ గారి ఆశయాలకు, ఆదర్శాలకు, సిద్ధాంతాలకు అనుగుణంగా సమానత్వం, సౌభ్రాతృత్వం సాధికారత విలువలను సమాజంలో మరింత బలోపేతం చేస్తూ, పార్టీ లక్ష్యాలు, ఆశయాల సాధనకు సతీష్‌కుమార్ అంకితభావంతో పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



నియామక ఉత్తర్వులను అందచేస్తున్న శివనాగేశ్వరరావు

## అంగన్‌వాడీలను గ్రేడ్-3, గ్రేడ్-4 ఉద్యోగులుగా గుర్తించాలి

**సైఫాబాద్, జూన్ 26 ప్రభాతవార్త:** అర్థశతాబ్దంగా ఐసిడిఎస్ పథకంలో విధులను నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను గ్రేడ్-3, గ్రేడ్-4 ఉద్యోగులుగా గుర్తించాలని, అలాగే 2013లో మే నెలలో జరిగిన 45వ ఐఎల్‌సిలో చేసిన సిఫార్సులలో స్కిం వర్కర్లందరిని కార్మికులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు చెల్లించాలని ఆల్ ఇండియా అంగన్‌వాడీ ఫెడరేషన్ నాయకురాలు డా.బి.వి.విజయలక్ష్మి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఎఐటియుసి భవన్‌లో జరిగిన తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) రాష్ట్ర సమితి సమావేశంలో ఆమె ప్రసంగించారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందూరి కరుణకుమారి, అసోసియేషన్ నాయకురాళ్ళు ఎన్.సాయిశ్వరీ, పి.ప్రేమ్‌పావని, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లి పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**నిజాంపేట్, జూన్ 26, ప్రభాతవార్త :** చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ లైన్ల నిర్వహణ పనుల కారణంగా నేడు బాచుపల్లి విద్యుత్ శాఖ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ. శశిధర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 11 కేవీ మల్లంపేట్, ఏసీ టైర్స్, రిసీనియా, గోతిక్ ఫీడర్ల పరిధిలోని కేఆర్‌సీఆర్ కాలనీ, బ్లాక్ డైమండ్ కాలనీ, రిసీనియా అపార్ట్‌మెంట్స్, గోతిక్ అపార్ట్‌మెంట్స్, శ్రీ హోమ్స్ కాలనీ, ఏఎస్ఆర్ బృందావన్ కాలనీ, క్రాంతి నగర్, ప్రణీత్ విల్లాస్, తరుణ్ భాస్వాని అపార్ట్‌మెంట్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు 11 కేవీ శ్రీ హోమ్స్, ప్రణీత్ ఫీడర్ల పరిధిలోని శ్రీ హోమ్స్ కాలనీ, ఏఎస్ఆర్ బృందావన్ కాలనీ, కేఆర్‌సీఆర్ కాలనీ, ప్రణీత్ విల్లాస్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు.



ఎన్యుమరేషన్ పత్రాలు పంపిణి చేస్తున్న నాయకులు

## సర్ ప్రక్రియలో సమన్వయంతో పని చేయాలి

..నియోజకవర్గ కన్వీనర్ కరణం పురుషోత్తంరావు

**పెద్దేముల్, జూన్ 26, ప్రభాతవార్త:** సర్ ప్రక్రియలో ప్రతిఒక్కరు సమన్వయంతో పనిచేయాలని సర్ తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కరణం పురుషోత్తంరావుపిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఓటరు జాబితా, ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియలో భాగంగా తాండూరు మండలంలోనిగౌతాపూర్, చెంగోల్, జినగుర్తి, మల్కాపూర్ గ్రామాలలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాండూరు మండలం గౌతాపూర్ గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్, మండల ముఖ్య నాయకులు బిఎల్ఓలు, బిఎల్ఎలతోకలిసి ఎన్యుమరేషన్ పత్రాల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, బూత్‌లెవల్ ఏజెంట్లు చురుకుగా పాల్గొని బాధ్యతయుతంగా వ్యవహరించి ప్రతిఒక్కరి ఓటును కాపాడాలని, ఎటువంటి సమస్యలు ఉన్న సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మెన్ రవిగౌడ్, ఎఎంసి చైర్మెన్లు పట్లోల్ల నర్సిములు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యాక్షులు నర్సిరెడ్డి, ప్రధానకార్యదర్శి హరీశ్వర్‌రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మెన్ వడ్డె శ్రీనివాస్, మండలపార్టీ అధ్యక్షులు రాజ్‌కుమార్, మాజీ అధ్యక్షులు నాగప్ప, సర్పంచ్ సృజన, సీనియర్ నాయకులు మల్కాపురం జనార్ధన్‌రెడ్డి, రాజు పటేల్, రాము చెంగోల్,బోయిని నర్సిములు, ఆజ్మత్ అలీ, రషీద్, కోతిగోపాల్, గోపాల్‌రెడ్డి, బందెప్ప, మౌలానా, బిఎల్ఏలు శ్రీనివాస్, మల్లేష్, రఘునాథరెడ్డి, పండరి, జగదీష్ గౌడ్, ఆజమ్ పాష, శాంతప్ప తదితరులు పాల్గొన్నారు.

## కీసరలో బైక్ చోరీ

**కీసర,జూన్26,ప్రభాతవార్త:** కీసర సర్కిల్ పరిధిలోని సుభాష్‌నగర్ కాలనీలో గురువారం అర్ధరాత్రి బైక్ చోరికి గురైంది.కీసర సుభాష్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్న వహీద్ అనే ఇంజనీరింగ్ విద్యార్ధి తన ఇంటి ముందు రాత్రి బైక్ పార్క్ చేసి పడుకున్నాడు.ఉదయం లేచి చూసే సరికి ఇంటి ముందు పార్క్ చేసిన బైక్ లేకపోవడంతో షాక్‌కు గురైయ్యాడు. పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే సంఘటనా స్థలానికి పోలీ సులు చేరుకుని చుట్టు పక్కల ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు.రెండు రోజుల క్రితం ఎన్ఎన్ఆర్ కాలనీలో పార్కింగ్ చేసిన వాహనాల్లో నుండి బ్యాటరీలు ఎత్తుకెళ్లినట్లు స్థానికులు పోలీసులకు ఫిర్యాదులు చేశారు.రాత్రి వేళల్లో భారీ వాహనాలను లక్ష్యంగా చేసుకుని దొంగలు రెచ్చిపోతున్నారు.భారీ వాహనాలను లక్ష్యంగా చేసుకుని ఒక ముఠా పక్కా ప్రణాళికతో ఒక చోరీకి మరొక చోరీకి గ్యాప్ ఇస్తూ ఈ చోరీలకు పాల్పడుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. దొంగతనాల కారణంగా వాహన యజమానులు భారీ ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నారు.బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి పరిసర ప్రాంతాల్లో సిసి కెమెరాల దృశ్యాలను సేకరిస్తున్నారు.దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.ఇటీవల వరుసగా వాహనాల చోరీలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తమ ద్విచక్ర వాహనాలను భద్రంగా లాక్ చేసి,సాధ్యమైనంత వరకు సిసి కెమెరాల నిఘా ఉన్న ప్రదేశాల్లో పార్క్ చేయాలని పోలీసులు సూచించారు.



## రాంపల్లి చెరువును మరింత అభివృద్ధి చేస్తా



రాంపల్లి పెద్ద చెరువును పరిశీలిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు కౌకుట్ల జీవన్‌రెడ్డి

**కీసర,జూన్26,ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ పరిధిలోని రాంపల్లి చెరువులో గుర్రపు డెక్క శుభ్రపరచే పనులు పూర్తవ్వడంతో దోమల సమస్య తగ్గినట్లేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కౌకుట్ల జీవన్‌రెడ్డి అన్నారు . శుక్రవారం ఆయన పూర్తయిన చెరువు పను లను పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులో మళ్లీ దోమలు వ్యాప్తి చెందకుండా నిరంతర పర్యవేక్షణతో పాటు అవ సరమైన మందుల పిచికారీ వంటి నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.రాంపల్లి చెరువును మరింత అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా వాకింగ్ ట్రాక్,జాగింగ్ ట్రాక్,పార్కింగ్ సదుపాయం,పిల్లల కోసం ప్లే ఏరియా వంటి సౌకర్యాలు కల్పించాలని సంబందిత అధికారులను వినతి పత్రం అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పంబాల రమేష్,బాలరాజు యాదవ్,పొట్ట విఘ్నేష్,సోమిరెడ్డి,అంకర్ల శ్రీనివాస్,ఈగ చిన్న అంజయ్య,నీల అశోక్,ఈగ లక్ష్మణ్,చీర సాయిలు,గోపాల్, వంశీ, యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాయిపల్లిలో బిఎల్ఏలకు ఎన్యూమరేషన్ పత్రాలను అందజేస్తున్న కాంగ్రెస్ డివిజన్ నాయకులు రామిడి విజయ్‌రెడ్డి

## ఓటరు జాబితాలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సహకరించాలి

**కీసర,జూన్26,ప్రభాతవార్త:**

ఓటరు జాబితాలో ఎస్ఐఆర్ ప్రక్రియకు ప్రజలందరూ సహకరించాలని కీసర డివిజన్ నాయకులు రామిడి విజయ్‌రెడ్డి అన్నారు.శుక్రవారం కీసర సర్కిల్ పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో ఎన్యూమరేషన్ పత్రాలను బిఎల్ఓలకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్ఓలకు పలు సూచనలు చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలని,వివరాల సవరణలు పారదర్శకంగా చేపట్టాలని సూచించారు.రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ ప్రక్రియకు రాజకీయ నాయకులకు సైతం అవగాహన కల్పించాలని వారందరూ సహకారం అందించి దొంగ ఓట్లను,డబుల్ ఓట్లను తొలగించే ప్రక్రియకు తోడ్పటునివ్వాలని కోరారు.ప్రజాస్వామ్య ప్రక్రియలో విద్యావంతులు,యువత వివిద ప్రజా సంఘాల భాగస్వామ్యం కావాలని పటిష్టమైన దేశ నిర్మాణానికి కార్మోయోమ్మకులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఏలు సురేష్‌గౌడ్,ఐలేష్ యాదవ్,బిఎల్ఓ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకులు విద్యాసాగర్‌కు డాక్టరేట్

**ఘట్‌కేసర్, జూన్ 26, ప్రభాతవార్త:** ఎంఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ అవుపూర్ సమీపంలోని విజ్ఞానభారతీ ఇంజనీరింగ్ కళాశాల (విబిఐటి)లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న విద్యాసాగర్ పోతరాజు పాండిచ్చేరి కేంద్రీయ విశ్వవిద్యాలయం నుంచి తన పరిశోధనను పూర్తి చేసి ప్రతిష్టాత్మక పిహెచ్‌డి పట్టాను అందుకున్నారు. ఆయన 'డిజైన్ అండ్ పర్ఫామెన్స్ ఈవాల్యుషన్ ఆఫ్ మెజారిటీ రివర్స్‌బుల్ లాజిక్ బేస్ట్ అడ్రస్ అండ్ మల్టీప్లయర్స్ ఫర్ ఇమేజ్ ప్రాసెసింగ్' (ఇమేజ్ ప్రాసెసింగ్ కోసం మెజారిటీ రివర్స్‌బుల్ లాజిక్ ఆధారిత యాడం, మల్టీప్లయర్స్ రూపకల్పన, పనితీరు మూల్యాంకనం) అనే అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంపై అంతర్జాతీయ ప్రమాణాలతో పరిశోధనా గ్రంథాన్ని సమర్పించారు. సదరు పరిశోధనను సబ్మిట్ చేసిన అనంతరం సబ్జెక్ట్ నిపుణుల (వివా-వోస్ కమిటీ) సమక్షంలో విజయవంతంగా ప్రజెంట్ చేసి మెప్పించారు.

ఈఅద్భుత మైలురాయిని అధిగమించిన సందర్భంగా విబిఐటి కళాశాల చైర్మన్ డాక్టర్ ఎన్.గౌతంరావు, కార్యదర్శి జి.మనోహర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.పీవీఎస్.శ్రీనివాస్, ఈసీఈ విభాగాధిపతి, అద్యాపక బృందం, సిబ్బంది డాక్టర్ విద్యాసాగర్‌ను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాక్షించారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, జూన్ 26, ప్రభాతవార్త :** సిఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి పత్రాన్ని లబ్ధిదారులకు మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అందజేశారు. గుండ్ల పోచంపల్లి డివిజన్‌కి చెందిన ముదునూరి విజయదుర్గా అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడటంతో తనకు సిఎం రిలీఫ్ ఫండ్ నుండి తనకు సహాయం చేయాలని కోరగా ఎమ్మెల్యే సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 2 లక్షల ఎల్ఓసి మంజూరి చేయించారు. ఈ మంజూరి పత్రాన్ని శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారురాలి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు బేరి బాల్ రాజ్, అమరం జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.



సిఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

# డ్రగ్స్, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి




అవగాహన ర్యాలి నిర్వహిస్తున్న పోలీసులు

**కేశంపేట, జూన్ 26, ప్రభాతవార్త :**

కేశంపేట మండల పరిధిలోని నిడుదవెళ్లి గ్రామంలో శుక్రవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవన్ని పురస్కరించుకొని గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేశంపేట సిఐ నరహరి హాజరయ్యారు.అనంతరం సిఐ నరహరి మాట్లాడుతూ యువకులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. యువత మాదక దవ్యాలకు అలవాటు పడి విలువైన తమ ఆరోగ్యంతో పాటు జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడినవారు విచక్షణ కోల్పోయి ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితిల్లో అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని చిన్న వయసులో తమ ఆరోగ్యలను నాశనం చేసుకోవద్దని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ మహమ్మారి ఎందరో జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని సిఐ పేర్కొన్నారు. ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సెల్ ఫోన్లో అనుచిత ఆప్స్‌ను వాడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఉపసర్పంచ్ సఫూరా ఆమేర్, వార్డు సభ్యులు రిజ్వానబేగం మోహిజ్, పోలీస్ స్పెషల్ బ్రాంచ్ లక్ష్మయ్య, నాయకులు దిద్దెల జంగయ్య, ముత్యాలు, ఖాజాపాషా, మల్లేష్, రాజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ జంగయ్య, శ్రీను, బాలు, శ్రీకాంత్, శివ, జంగయ్య, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

**ఇబ్రహీంపట్నం, జూన్ 26, ప్రభాతవార్త :**

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ మంచి సమాజాన్ని నిర్మించుకోవాలని మహేశ్వరం డీసీపీ నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఇబ్రహీంపట్నంలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగంతో ఆ వ్యక్తే కాకుండా వారి కుటుంబం కూడా రోడ్డున పడుతుందని, ఇది సమాజంలో తలవంపులు తెస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి లాంటి వ్యసనాలకు అలవాటుపడి ఎందరో చేజేతులా తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఈ పరిస్థితిలో మార్పు రావాలన్నారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో పిల్లలను ఉన్నత చదువులకు పంపుతున్నారని వారి కలలను నిజం చేస్తూ సమాజంలో గౌరవంగా మెలగాలని కోరారు.

మాదక ద్రవ్యాల విషయంలో పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని ఎక్కడైనా అనుమానితులు ఉన్నా, డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు తెలిసినా పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామంటూ విద్యార్థులచే డీసీపీ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏసీపీ కేపీవీ రాజు, సీఐ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తున్న డీసీపీ నారాయణరెడ్డి



26ఎండిసి01: మేడ్చల్‌లో ఇందిరమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్

## ఇందిరమ్మ చీరెల పంపిణీ

**మేడ్చల్, జూన్ 26, ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని వినాయక నగర్ కాలనీ రోడ్ నెంబర్ 2 ఎల్లమ్మ గుడి ప్రాంగణంలో శుక్రవారం కాంగ్రెస్ నేతలు మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, ఆర్పీ స్వప్న, మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కౌడె మహేష్ కురుమ, బత్తుల మధుకర్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి జూన్26,ప్రభాత వార్త:**

తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల గ్రామంలో అకాల మరణం చెందిన షావుకు మురళి కుటుంబాన్నిశుక్రవారం నాడు మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు.అనంతరం అతని కుటుంబానికి 3000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఉప్పల వెంకటేష్ ట్రస్టు ద్వారా వెల్జాల్ గ్రామ సర్పంచ్ వారణాసి రాములమ్ వెంకటేష్ లు3000 ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వెల్జాల్ డిప్యూటీ సర్పంచ్ శివ విజయలక్ష్మి మ్మ విజయకుమార్ జిల్లా కో ఆప్షన్ రెహమాన్ పాల్గొన్నారు



సమావేశంలో పాల్గొన్న నాయకులు

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**మేడ్చల్, జూన్ 26. ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్ గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మేడ్చల్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ తిప్పారం లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జ్ రామచంద్ర మాదిగ మాట్లాడుతూ జూలై 7 ఎమ్మార్పీఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవంతో పాటు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా మేడ్చల్ మండలంలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేసి జన్మదిన వేడుకలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎంఎస్‌పి వైస్ ప్రెసిడెంట్ బాల నరసింహ మాదిగ,జిల్లా కన్వీనర్ జీడిపల్లి శివకుమార్, నాయకులు జీడిపల్లి రామకృష్ణ, ఎర్ర బాలకృష్ణ, ఎర్ర విజయరావు తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్‌లో బీఎల్ఓలకు గుర్తింపు కార్డులను అందిస్తున్న ధారాసింగ్

## ఎస్ఐఆర్(సర్)లో బిఎల్ఒలదే కీలక పాత్ర

**కొడంగల్,జూన్ 26, ప్రభాతవార్త:**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్లు కీలకంగా వ్యవహరించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ అన్నారు.శుక్రవారం కొడంగల్‌లో మున్సిపల్ చైర్మెన్ నందారం ప్రశాంత్‌తో కలిసి బీఎల్ఓలకు గుర్తింపు కార్డులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ అనుకూల ఓట్లను తొలగించే కుట్ర చేస్తుందని ఆరోపించారు.గడిచిన తమిళనాడు,బెంగాల్,ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం లక్షలాది ఓట్లను తొలగించారని అన్నారు.సర్ కార్యక్రమంలో బీఎల్ఓలు అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ శంకర్‌నాయక్,కాంగ్రెస్ నాయకులు దాము,హన్యానాయక్,దస్తప్ప,చంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా చేయండి



ఎన్ఎఫ్‌సీనగర్‌లో ఎస్ఐఆర్ వివరాలు తెలుసుకుంటున్న మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జూన్ 26, ప్రభాతవార్త:** బోగస్ ఓట్లను తొలగించేందుకు చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ డివిజన్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో శుక్రవారం బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి ఎమ్యూనరేషన్ పత్రాలను పంపిణీ చేశారు. మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి ఇక్కడ ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించి బిఎల్ఓలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలందరూ ఎస్ఐఆర్ కార్యక్రమానికి సహకరించి తమ ఓటరు వివరాలను పరిశీలించుకొని అవసరమైతే సవరణలు చేయించుకోవాలని ఆయన సూచించారు. బిఎల్ఓలు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబందనల ప్రకారం జాబితాను పారదర్శకంగా పూర్తి చేయాలని బిఎల్ఓలకు సూచించారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గొంగళ్ల బాలేశ్, డివిజన్ ఉపాధ్యక్షులు పడిగెం వీరేశం, బిజెవైఎం అధ్యక్షులు అనిల్‌గౌడ్, బూత్ అధ్యక్షురాలు మమతశర్మ తదితరులు పాల్గొన్నారు.

## మంబాపూర్ యంఆర్‌పిఎస్ అధ్యక్షుడిగా నవీన్ మాదిగ

..యంఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాసు



నియామక పత్రాన్ని అందజేస్తున్న స్వామిదాసు

**పెద్దేముల్, జూన్ 26, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామ యంఆర్‌పిఎస్ అధ్యక్షుడిగా నవీన్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం యంఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాసు అధ్వర్యంలో మంబాపూర్ గ్రామ యంఆర్‌పి ఎస్ నూతన కమిటిని ఎన్నుకున్నారు. మంబాపూర్ యంఆర్‌పిఎస్ గ్రామ కమిటి నూతన అధ్యక్షుడిగా నవీన్ మాదిగ, ఉపాధ్యాక్షులు హెచ్.అశోక్ మాదిగ, ప్రధానకార్యదర్శిగా హెచ్. అనిల్‌కుమార్ మాదిగ, కార్యదర్శిగా హెచ్.శ్రీనివాస్ మాదిగ, కోశాధికారిగా డి.అజయ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా హెచ్.ప్రశాంత్, హెచ్.రాకేష్, జే.కిరణ్‌కుమార్, జే.ప్రవీన్, హెచ్.అరవింద్, హెచ్.నితిన్‌కుమార్,మండల నాయకులు సి.సాయికుమార్, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విషాదంలో శాపూర్‌తాండా

రోడ్డుప్రమాదంలో ఇద్దరు మృతి

**మర్పల్లి, జూన్ 26, ప్రభాతవార్త:** బ్రతుకు దెరవుకోసం నగరానికి వెళ్ళి నగరంలో శుక్రవారము రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందడంతో శాపూర్‌తాండాలో విశాదం చోటు చెసుకుంది. మర్పల్లి మండలంలోని శాపూర్‌తాండాకు చెందిన రాథోడ్ విఠల్(40),రాతోడ్ బల్లు (20)లు బైకుపై వెల్తూ నగరంలోని గచ్చిబౌలి వద్ద శుక్రవారము ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఈ విషయము తాండా వాసులకు తెలువడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.విఠల్,బల్లు,లు బావ భామ్మర్తులవుతారు బ్రతుకు దెరవు కోసం పటాన్‌చెరువుకు వెళ్ళి పటాన్ చెరువులోనివాసం ఉంటూ ఓ చికన్ షాపులో పని చేస్తూన్నారు. యదావిధిగా శుక్రవారము ఉదయము ఆర్డర్ తీసుకున్న చికెన్‌ను సప్లయి చేయడానికి ఇద్దరు బైకుపై వెళ్తూండగా గచ్చిబౌళి సమీపంలో ఎదురుగా వస్తున్న మరో వాహనం ఢీ కొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు.రెండురోజుల క్రితమే బంధువు వివాహానికి వచ్చి వెళ్ళారనీ బ్రతుకుదెరువు కోసమనీ వెళ్ళిన వారు మృత్యువాతకు గురికావడంతో బంధువులు,గ్రామస్తులు కంట తడిపెట్టారు.

## నేడు కరెంట్ బంద్

**మేడ్చల్, జూన్ 26, ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వార్షిక నిర్వహణ (మెయింటెనెన్స్) పనుల కారణంగా నేడు కరంట్ సరఫరాలను నిలిపివేస్తున్నట్లు గుండ్లపోచంపల్లి విద్యుత్ ఏఈ విజయ్‌కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు గుండ్లపోచంపల్లి గ్రామం, బీరప్ప గడ్డ, మైసమ్మగూడ, దూలపల్లి, అయోధ్య ఎక్స్ రోడ్, అప్పెరల్ పార్క్, నైబర్‌హుడ్, అపర్ణ, బేలా విస్టా, ఎజి సైట్, ఊర్జిత, లక్ష్మీ నగర్‌ప్రాంతాల్లో కరంట్ ఉండదని తెలిపారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## అభివృద్ధికి ఆకర్షితులై..



కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ,జూన్ 26,(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఆయా పార్టీల నాయకులు తమ పార్టీలో చేరుతున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చేగిరెడ్డి ఘనాపూర్ గ్రామ వార్డు మెంబర్ నర్సింహులుతో పాటు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులందరికి అందే విధంగా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తను గుర్తిస్తుందని ఆయన పెర్కొన్నారు. కొత్త, పాత అనే తేడాలు లేకుండా ఎవ్వరికి ఇవ్వాల్సిన గుర్తింపు వారికి ఇస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, శివమౌళి, కృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని అడ్డుకునే చర్యలను ఎట్టి పరిస్థితులలో సహించబోం

..సర్పంచ్ ఎస్.నాగిరెడ్డి




గ్రామ పంచాయతీ కార్యాలయం

**పెద్దేముల్, జూన్ 26, ప్రభాతవార్త:** గ్రామ అభివృద్ధిని అడ్డుకునే చర్యలను ఎట్టి పరిస్థితులలో సహించబోమని నాగులపల్లి సర్పంచ్ ఎస్.నాగిరెడ్డి హెచ్చరించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ నాగిరెడ్డి మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం పెద్దేముల్ మండలం నాగులపల్లి గ్రామంలో రూ.2 లక్షల వ్యయంతో సొసైటి గోదాం సమీపంలో బోరుబావి వేసామని అన్నారు. బోరుబావి వేసిన రెండు రోజుల తరువాత కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బోరు బావి పైకప్పు పైపును కోసివేసి అందులో రాళ్ళువేసి నీళ్ళు రాకుండా చేసారని ఆరోపించారు. నాగులపల్లి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ పంచాయతీ తరపున బోరుబావి వేస్తే కొందరు ఉద్దేశ పూర్వకంగా బోర్‌లో రాళ్ళువేసి నీరురాకుండా అడ్డుకోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఇది కేవలం ప్రభుత్వ ఆస్థి ధ్వంసం మాత్రమే కాదని, గ్రామ ప్రజల తాగునీటి హక్కుపై దాడి చేసినట్లేనని ఆరోపించారు. గ్రామ ప్రజలు ఇలాంటి విధ్వంసక చర్యలను ఖండించాలని, నిందితుల సమాచారం ఉంటే అధికారులకు తెలుపాలని విన్నవించారు. కొంతమంది వ్యక్తుల స్వార్థం కోసం మొత్తం గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పనులకు ఎవరైన అడ్డుపడితే చట్టపరంగా చర్యలు తీసుకునేలా అందరం కలిసి కృషిచేద్దామని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధికి అందరు సహకరిస్తేనే అభివృద్ధి సాధ్యమని స్పష్టంచేశారు. ఇట్టి విషయమై పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.

## ఓటరు సవరణకు సహకరించాలి



**కుల్కచర్ల,జూన్ 26, ప్రభాతవార్త:** ఓటరు జాబితాల ఖచ్చితత్వం, పారదర్శకత కోసం చేసడుతున్న ప్రత్యేక అధికారులకు సహకరించాలని వార్డు సభ్యులు మొత్కూరు వెంకటేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగయ్య అన్నారు. మండల కేంద్రంతో పాటు పిరంపల్లి, గ్రామంలో ఓటరు సవరణకు ప్రజల ఇంటింటికి ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణి చేశారు.ప్రజలు తమ కుటుంబ వివరాలను పూర్తిగా, సరైన విధంగా నమోదు చేసి సంబంధిత బిఎల్ఓలకు అందించాలని సూచించారు.ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు కావడంతో పాటు అనర్హుల పేర్లు తొలగింపునకు ఈ ప్రక్రియ ఎంతో కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో అయ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్‌జాల్‌లో కులమతాలకు అతీతంగా మొహరం

**పీర్ల కు 25 సంవత్సరాలుగా దట్టీలు కప్పుతున్న మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్**

**తలకొండపల్లి జూన్26,ప్రభాత వార్త;** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్ జాల్ గ్రామంలో కులమతాలకు అతీతంగా ఘనంగా పీర్ల పండుగ జరుపుకుంటారు, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ సియల్ శ్రీనివాస్ యాదవ్, పీర్ల పండుగ సందర్భంగా గత 25 సంవత్సరాల నుంచి పీర్లకు దట్టీలు కప్పుతూ, సోదర భావంతో కులమతాలకు అతీతంగా, ఆప్యాయతలకు, నిలయంగా మొహరం పండుగ నిలుస్తుందని అన్నారు, అనంతరం పీర్ల పండుగ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్, 4000, గ్రామ సర్పంచ్ వారనాసి రాములమ్మ తనయుడు యువ నాయకుడు వారనాసి వెంకటేష్ 6000, డిప్యూటీ సర్పంచ్ శివ విజయలక్ష్మి ృ విజయ్ కుమార్, 1000, పీర్లు నిలబెట్టిన నిర్వాహకులకు అందించారు, ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ వారనాసి రాములమ్మ తనయుడు యువ నాయకుడు వారనాసి వెంకటేష్, ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి ృ విజయ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకుడు నరేందర్ గౌడ్,జర్నలిస్ట్ విష్ణువర్ధన్ యాదవ్, మాజీ జిల్లా కో ఆప్షన్ మెంబర్ ముజీబుర్ రహెమాన్, వార్డు సభ్యులు వట్టెల శేఖర్, ఎండి సుబహన్, శ్రీశైలం,రాజేందర్ రెడ్డి , కారోబార్ రవి, ఖలీల్ , పార్టీ నాయకులు మోహన్ లాల్, గోదామ జంగయ్య, సుల్తాన్. గణేష్ సంపత్ కుమార్, జగన్, నర్సింహా, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఐకమత్యంతో పండుగలు జరుపుకుందాం



**మేడ్చల్, జూన్ 26, ప్రభాతవార్త:** మేడ్చల్ పట్టణంలో నిర్వహించిన ఫీర్ల పండుగ వేడుకలో 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ భవాని రాఘవేందర్ గౌడ్ కుటుంబ సమేతంగా పాల్గొని దట్టి సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ, ముస్లింలు అందరూ కలిసి మత సామరస్యంతో జరుపుకునే పండుగ మొహరం పండుగ అని పేర్కొన్నారు. ఎప్పుడూ అందరూ సోదర భావంతో కుల, మతాలకతీతంగా పండుగలు జరుపుకుని ఐకమత్యంతో ఉండాలని కోరారు. భక్తి శ్రద్ధలతో మొహరం పండుగ జరుపుకుంటున్నారని వారందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పీర్ల పండుగ వేడుకలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ భవాని రాఘవేందర్ గౌడ్**

# ఘనంగా ముగిసిన మొహర్రం ఉత్సవాలు

**-వారం రోజులుగా గ్రామాల్లో పండుగ వాతావరణం**

**కొడంగల్,జూన్ 26, ప్రభాతవార్త:** మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తు హిందు-ముస్లీం సోదరులుగా ఐక్యమత్యంగా మొహర్రం పండుగ ఉత్సవాలను వారం రోజులుగా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.మొహర్రం ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పీర్లతో అలై-బలై ఆడుతు ఆటాపాటలతో హోరెత్తించారు. ఇమామ్‌ఖాసీం,హస్సేన్-హుస్సేన్ పీర్ల సవారీతో గ్రామాల్లో పండుగ వాతావరణం ఏర్పడింది.ప్రజల ఐక్యతను చాటే పీర్ల పండుగ ఉత్సవాలను చిన్నపెద్ద తేడా లేకుండా నిర్వహించారు.కొడంగల్ పట్టణంలోని జామా మసీదు,ఆర్యనగర్ తదితర ప్రాంతాలతో పాటు మండల పరిధిలోని హస్నాబాద్,రావులపల్లి,అంగడిరాయిచూర్,టేకుల్‌కోడ్,అన్నారం,రుద్రారం, అప్పాయిపల్లి,ఊడిమేశ్వరం,నాగారం,పెద్దనందిగామ,చిన్ననందిగామా,పరా ్పూర్ తదితర గ్రామాల్లో ప్రతిష్టించిన పీర్లతో యువకుల అలై-బలై,మహిళలు బొడ్డెమ్మల ఆటాపాటలతో ఘనంగా నిర్వహించి



**మొహర్రం వేడుకల్లో పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం**

శుక్రవారం నిమ్మజ్జనం చేశారు.మొహర్రం వేడుకల్లో భాగంగా పలువురు నాయకులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించగా మైనార్టీ నాయకులు ఎస్‌ఎం.గౌసన్,ఎంఐఎం నాయకులు ఎస్‌బీ.గుల్షన్ అద్వర్యంలో ప్రజలకు షర్బత్ పంపిణీ చేశారు. అన్నారంలో బారాఇమాం,హస్సేన్-హుస్సేన్ తదితర పీర్లను గుంటంలో ఉంచి అగ్గిపై నుంచి ఊరేగింపు నిర్వహించారు.

# ఘనాపూర్‌లో ఘనంగా మొహర్రం వేడుకలు

ఘట్‌కేసర్, జూన్ 26, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ సర్కిల్‌లో శుక్రవారం మొహర్రం పండుగను ఘనంగా జరుపుకున్నారు. హిందు, ముస్లీంల మతసామరస్యానికి ప్రతీకగా మొహర్రం వేడుకలను నిర్వహించారు. మొహర్రం మాసంలో పదవ రోజున హజరత్ ఇమాం హుసేన్‌ను స్మరించుకుంటూ పీర్లను ఊరేగిస్తారు. ఘట్‌కేసర్‌లో పీర్ల పండుగ సందర్భంగా పీర్లకు సమర్పించే దట్టీలు, కొబ్బర, పూదు, బెల్లం, వివిధ రకాల పూలదండల విక్రయాలు జోరుగా జరిగాయి. గురువారం రాత్రి అగ్నిగుండాలలో దూకడం, అగ్గిలో నడవడం హసై దూలా అంటూ హలావు ఆడటం చేశారు. పీర్ల కొట్టాలలో ఆలంను ప్రతిష్టించి నిత్యం ప్రార్థణలు చేస్తూ డప్పు శబ్దాల మధ్య పీర్లను వారం రోజులుగా ఊరేగింపుగా తిప్పుతున్నారు. ఘట్‌కేసర్, పడమటిసాయిగూడ, గుంటిగూడెం, కొండాపూర్, ఎన్‌ఎం ్సీనగర్, బొక్కోనిగూడ, చందుపట్లగూడ, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, ఘణాపూర్, లింగాపూర్, ఫకీర్‌టెక్యా, అవుషాపూర్, అంకుశాపూర్, పోతరాజుగూడెం, మాదారం తదితర చోట్ల పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు. హిందూ, ముస్లీంలు కలిసి డప్పు శబ్దాలతో పీర్లను ఊరేగిస్తూ మత సామరస్యాన్ని చాటారు. హిందువులు తమ ఇళ్లలో వండిన మాంసం ఆహార పదార్థాలను పీర్లకు ప్యాతాలు ఇచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. శుక్ర రాత్రి ఎక్కువగా పీర్ల ఊరేగింపు జరగడంతో గ్రామాల్లో సందడి



**ఎదులాబాద్ డివిజన్ ఘణాపూర్‌లో పీర్ల ఊరేగింపు జరుపుతున్న దృశ్యం**

నెలకొంది. పీర్లు ఎత్తుకోవడానికి బాలురు ఉత్సాహం చూపగా ప్రజలు నీటి సాక పోసి కొబ్బరి, పూలు, డబ్బులు, దట్టీలు కట్టారు. పీర్లపండుగ సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఘట్‌కేసర్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**కొడంగల్,జూన్ 26, ప్రభాతవార్త:** డ్రగ్స్ అనేది సరదాగా ప్రారంభమై జీవితాలను సర్వ నాశనం చేసే మహమ్మారి ముఖ్యంగా యువత మాదకద్రావ్యాల ఉచ్చులో చిక్కొని తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పర్గి డీఎస్పీ శ్రీనివాస్ అన్నారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కొడంగల్ పట్టణంలోని నర్సింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగామన సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా హజరై మాట్లాడారు.మాదక ద్రవ్యాల వల్ల వ్యక్తి కుటుంబం సమాజం తీవ్రంగా నష్టపోతాయని అన్నారు.డ్రగ్స్‌కు ఒకసారి బానిసైన అనంతరం బయటపడటం చాలా కష్టమని డ్రగ్స్ వ్యసనానికి గురైన కొందరు డబ్బు కోసం పెడ్లర్లుగా మారి అక్రమ మాదకద్రవ్యాల రాకేట్‌లో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు.సింథటిక్ డ్రగ్స్ సహ ఎలాంటి మత్తు పదార్దాలను సహించేది లేదని,డ్రగ్స్ విక్రయాలు,వినియోగంపై సమాచారం అందితే తక్షణమే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని,యువత మత్తు పదార్దాలకు దూరంగా ఉండడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.డ్రగ్స్ హిత సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు



**మాట్లాడుతున్న పర్గి డిఎస్పి శ్రీనివాస్**

భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.గంజాయి,డ్రగ్స్ తదితర మత్తు పదార్దాలను ఎవరైనా వినియోగిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని,ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి తమవంతు సమకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి,ఎస్సైలు జీవీ.సత్యనారాయణ,సత్యనారాయణరాజు,పోలీసు సిబ్బంది,నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్,అద్యాపకులు,పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో జెడ్పీ డిప్యూటీ సిఇఒ ప్రవీణ్‌కుమార్ రెడ్డి కన్నుమూత

**రంగారెడ్డి అర్బన్,జూన్ 26 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒగా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్‌కుమార్ రెడ్డి గుండె పోటుతో శుక్రవారం మృతి చెందారు. ఆయన అకాల మరణం జిల్లా పరిషత్ అధికారులు, ఉద్యోగుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.రెండు రోజుల క్రితం ఆయనకు తీవ్ర ఛాతి నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. ప్రవీణ్‌కుమార్ రెడ్డి తన విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తూ జిల్లా పరిషత్ అభివృద్ధి కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషించారు. ఆయన సేవలను జిల్లా పరిషత్ అధికారులు, సహచర ఉద్యోగులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఆయన మృతిపట్ల జిల్లా పరిషత్ ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## రాకంచెర్లలో కెటిఆర్‌కు గజమాలతో ఘనసన్మానం

**పూడూరు, జూన్ 26, ప్రభాతవార్త :** బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు శుక్రవారం పూడూరు మండలం రాకంచెర్లగేట్ వద్ద ఘనంగా స్వాగతం లభించింది.సర్,బిఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వ నమోదుపై పార్టీ కార్యకర్తలకు పరిగి పట్టణంలో నిర్వహిస్తున్న శిక్షణాశిబిరానికి హాజరవుతున్న కె తారకరామారావుకు మార్గమధ్యలో పరిగి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పూడూరు మండలం రాకంచెర్ల వద్ద హైద్రాబాద్ -బీజాపూర్ జాతీయ రహదారిపై మాజీ ఎమ్మెల్యే కె మహేష్‌రెడ్డి అద్వర్యంలో పార్టీ శ్రేణులు ఆపి గజమాల ,శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పరిగి పట్టణానికి కాన్వాయ్‌ర్యాలీతో భారీఎత్తున తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్రనాయకుడు అనీల్‌రెడ్డి, మాజీ ఎంపిపి పూడుగుర్తి మల్లేశం,మండల పార్టీ నాయకులు రయీస్‌ఖాన్, వెంకటయ్య,బుచ్చన్న యాదవ్,లక్కం సత్యనారాయణ,నర్సింహరెడ్డి,సిహెచ్ నర్సింహ్మ, మాణిక్యంగౌడ్,పలు గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.



**పూడూరు మండఅలం రాకంచెర్లవద్ద కెటిఆర్‌ను గజమాలతో సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి,బిఆర్‌ఎస్‌పార్టీ నాయకులు,తదితరులు**

# మత సామరస్యానికి ప్రతీక మొహరం

**కేశంపేట ,జూన్ 26, ప్రభాతవార్త :** కల్బరా త్యాగాల స్మరణలో మునిగిన భర్త జనం యా హుసేన్ నామస్మరణతో మారుమోగిన కాకునూరు గ్రామంలోని పురవీధులు. త్యాగానికి ప్రతిక హజరత్ ఇమామ్ హుస్సేన్ అమరతత్వానికి చిహ్నంగా నిర్వహించే వేడుకలని మొహరం వేడుకలు.( పీర్ల పండగ) అంటారు. కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో శుక్రవారం మొహరం పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మిన్నంటిన నినాదాలతో పీర్ల చావడీల వద్ద హిందూ ముస్లింలకు అతీతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా పేర్లను ఊరేగిస్తూ భక్తులు చేస్తున్న నినాదాలతో పురవీధులు మారు మ్రోగాయి. మతసామరస్యానికి అతిథిగా హిందూ ముస్లింలు కలిసికట్టుగా వేడుకలలో పాల్గొన్నారు.ఈ వేడుకలలో పీర్లకు ప్రత్యేకంగా ప్రార్థనలు చేసి ధూప, దీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో చూపరులను ఆకట్టుకునే విధంగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రత్యేక ఆకర్షణగా పులి వేషాలు, అలావు, ఆటలు, వివిధ రకాల వేషాధారణలతో నృత్యలతో అలరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం వచ్చిన భక్తులకు గ్రామంలోని మైనార్టీ సోదరులు అన్న వితరణ, మజ్జిగ, శర్బత్,



**కాకునూరు గ్రామంలోని పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం**

పానీయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకునూర్ గ్రామ మైనారిటీ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్‌గోముల్‌లో ఘనంగా మొహరం వేడుకలు



**పూడూరు మండలం చెన్‌గోముల్ గ్రామంలో పీర్ల విన్యాసాలు**

**పూడూరు, జూన్ 26, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం మొహర్రం (పీర్ల పండగను) భక్తులు ఘనంగా జరుపుకున్నారు.కులమతాలకు అతీతంగా జరుపుకునే ఈ వేడుకలకు గతవారం రోజుల క్రింద మండలంలోని చెన్‌గోముల్,అంగడి చిట్టంపల్లి,మన్నెగూడ,పూడూరు,ఎన్కెపల్లి,కంకల్,నిజాంపేట్ మేడిపల్లి, సోమన్‌గుర్తి,మంచన్‌పల్లి,తుర్క ఎన్కెపల్లి,పెద్ద ఉమ్మెంతాల్ తదితర గ్రామాల్లోని మసీదుల్లో పీర్లను ప్రతిష్ఠించారు.మొహర్రం పండగ సందర్భంగా చుట్టుప్రక్కల గ్రామాలవారు ఒక గ్రామం నుండి మరో గ్రామానికి పీర్లతోపాటుగా వెళ్లికులమతాలకు అతీతంగా ఆలింగనం చేసుకొని సోదరభావం పెంపొందించుకునేందుకు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకునే ఆనవాయితీ నేటికీ కొనసాగుతోంది.ఇందులో భాగంగానే మండల పరిధిలోని చెన్‌గోముల్ గ్రామానికి చెందిన గందపు లాల్‌సాహెబ్,లాల్ సాహెబ్ అనే రెండు పీర్లను శుక్రవారం తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో ఎత్తి గ్రామంనుండి ఆటలు ఆడుకుంటూ సవ్వారీతో అంగడి చిట్టంపల్లి గ్రామానికి చేరాయి.అక్కడ ఈ పీర్లకు సోదరుడిగా భావించే ఆ గ్రామానికి చెందిన లాల్‌సాహెబ్ అనే పీరును దర్శించుకొని గ్రామంలోని మఠపొల్ల చేదుబావిలో కదులుతున్న నీటిని తిలకించేందుకు వెల్లాయి.అనంతరం ఆలాయ్‌భలాయ్ తీసుకొని చెన్‌గోముల్ చేరుకున్నాయి.సాయంత్రం అంగడి చిట్టంపల్లికి చెందిన లాల్‌సాహెబ్ అనేపీరు చెన్‌గోముల్ చేరుకొని తన సమీపబంధువులుగా భావించే హుస్సేనుహలం,భీంపాతిమాలతో పాటు చెన్‌గోముల్‌కు చెందిన లాల్‌సాహెబ్‌లను దర్శించుకొని ఆలింగనం చేసుకుంది.అనంతరం గ్రామంలో వీధివీధిన కలియ తిరుగుతూ డప్పుచప్పుల్లమధ్య హాయ్‌దోయ్ దూలాబోలా అంటు భక్తులు వేడుకలను జరుపుకున్నారు.చెన్‌గోముల్,అంగడి చిట్టంపల్లి గ్రామాల సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి,యావదరెడ్డిలు పాల్గొని పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ వేడుకలను తిలకించేందుకు కద్మూరు,రేగడిమామిడిపల్లి,కుత్బుల్లాపూర్,బార్లావుపల్లి,పోతిరెడ్డిపల్లి,మేడిపల్లి కలాన్,మేడికొండ,బాకాపూర్ తదితర గ్రామాల ప్రజలు భారీఎత్తున తరలివచ్చారు.ఈ సందర్భంగా కుడుక,ఊదుబెల్లం,దట్టీలతో పీర్లకు ఫాత్యాఇచ్చి మొక్కులు తీర్చుకున్న భక్తులు ఆశన్న,ఊశన్న,ఆలావ ఆట,పాటలతో ఆలరించారు.ఉత్సవాల సందర్భంగా ఆయా గ్రామాల్లో మిఠాయి,జాతర సామాగ్రి దుకాణాలు వెలిశాయి.



**చెన్‌గోముల్‌లో పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు**

# సిఎం, ఎమ్మెల్యేలను విమర్శిస్తే గుణపాఠం చెప్తాం

**శంషాబాద్ జూన్26,ప్రభాతవార్త :** ప్రజా క్షేత్రంలో ఉండే ప్రజా నాయకుడిగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ను, ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డిని విమర్శిస్తే తగిన గుణపాఠం చెప్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్కూడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ హెచ్చరించారు. శుక్రవారం నర్కూడ గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం పూర్తి చేయనందుకు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రతిపక్ష పార్టీలు రాస్తారోకో నిర్వహించాయి. దీన్ని ఖండిస్తూ ఆయన గ్రామ ఉపసర్పంచ్ నీరటి మహేష్ ముదిరాజ్, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పానాది వద్ద మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు స్వలాభం కోసం ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదట చేసిన ప్లాన్ మార్చి టెక్నికల్‌గా పానాది వద్ద బ్రిడ్జి నిర్మించాలని ఇరిగేషన్ ఆర్ అండ్ బి అధికారుల సూచన మేరకు మార్చారని తెలిపారు. ఈ కారణంగా కొంత ఆలస్యమైందన్నారు. రెండు చోట్ల కొద్ది దూరం రోడ్డు నిర్మాణం వదిలేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పనులు చేయడం కోసం తాను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఏ ఈ విజయ్, కాంట్రాక్టర్ నాగరాజు పది రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పారన్నారు.

**రోడ్డు కోసం ఎప్పుడైనా ఎవరినైనా కలిసారా ?**

రోడ్డు బాగు కోసం ధర్నా చేస్తున్న ప్రతిపక్ష నాయకులు ఎన్నడైనా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను, సంబంధిత అధికారులను, మంత్రులను కలిసి వినతి పత్రాలు ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. అవగాహన రాహిత్యంతో ధర్నాలు చేస్తే వచ్చేది ఒరిగేదేమీ ఉండదని తెలిపారు. కేటీఆర్ ఇటీవల శంషాబాద్‌లో ఎస్ ఐ ఆర్ మీటింగ్ లో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక వాడలేదని ఇల్లు కట్టలేదని అన్నారని తెలిపారు. ఒక్క రాజేంద్రనగర్ నియోజకవర్గంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. నర్కూడ గ్రామంలో 125 ఇండ్లు మంజూరు అయితే 45 ఇండ్లు పూర్తి కాగా రెండో విడత 25 నుంచి 30 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.



**సమావేశంలో మాట్లాడుతున్న నర్కూడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్**

గ్రామంలో కోట్ల రూపాయల పనులు చేపట్టామన్నారు.

గత 10 ఏండ్ల బి ఆర్ ఎస్ పాలనలో శంషాబాద్ మండలంలో ఎంతమందికి ఇండ్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. షాబాద్ , సీతారాం పూర్ చందన వెల్లిలో 2వేల ఎకరాల భూమి తీసుకుని ఎకరాకు 9 లక్షల చొప్పున ఇతరులకి ఇచ్చి 70 లక్షల అమ్ముకున్నారని అన్నారు. భూములు తీసుకున్నప్పుడు రోడ్డు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. శంషాబాద్ నుంచి షాబాద్ వరకు, అప్ప జంక్షన్ నుంచి తాండూర్ వరకు కాంగ్రెస్ హయాంలో రోడ్డు విస్తరణ వేగంగా జరుగుతుందన్నారు. యువతకు తెల్ల రేషన్ కార్డులు ఇంటింటికి సన్న బియ్యం, విద్యుత్తు, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ సీఎం రేవంత్ రెడ్డి నిర్మిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కి, కేటీఆర్ కు కాలం చెల్లిందని కేటీఆర్ పగటి కలలు కనొద్దని హితవు పలికారు. వాస్తవాలు తెలుసుకోకుండా లేనిపోని ఆరోపణలతో సిఎం రేవంత్ రెడ్డిపైన, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పైన ఇష్టం ఇచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని ప్రతిపక్ష నాయకుల దాడులకు ప్రతిదాడులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్కూడ, చౌదర్ గూడ ఉప సర్పంచ్ లు నీరటి మహేష్ ముదిరాజ్, ప్రేమ్ కుమార్, తొంట అశోక్ , హిరేకార్ శివాజీ , లింగం బిక్షపతి, చౌట రాజు, గూడెపు లక్ష్మణ్, లింగం నవీన్, రక్షి త్ గుండాల విశ్వనాథం, నీరటి అశోక్, మామిళ్ళ మల్లేష్ జాఫర్ భాయ్ విష్ణు గుండాల దీరి మహేష్ కాలిము భాయ్ జగన్ జగదీశ్ సాయినాథ్ టిల్ పాండు వినోద్ తదితరులు పాల్గొన్నారు.



**బోనాల ఉత్సవాలల్లో...పోతురాజులు**

## కామునిపల్లిలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు

**ట్కుల్కచర్ల,జూన్ 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కామునిపల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి బోనాల శుక్రవారం ఘనంగా నిర్వహించారు.పోతురాజుల వేషధారణలో భారీగా బోనాలతో ఊరేగింపుగా నిర్వహిస్తూ అమ్మవారి దేవాలయం వరకు పోతుల రాజుల అటపాటతో ఎల్లమ్మ తల్లికి మహిళలు భారీ సంఖ్యలో బోనాలు సమర్పించి మొక్కు లు తీర్చుకున్నారు.ఎల్లమ్మ తల్లి మమ్ము కరుణించి వర్షాలు బాగ పడి, పాడి పంటలు పండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## రైతు భరోసా కోసం దరఖాస్తుల స్వీకరణ

**పెద్దేముల్, జూన్ 26, ప్రభాతవార్త:** ఖరీఫ్ 2026-27 రైతు భరోసా కోసం కొత్త దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పవన్ ప్రీతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏఓ పవన్ ప్రీతమ్ మాట్లాడుతూ రైతు భరోసా కోసం దరఖాస్తు చేసిన రైతులు మళ్ళి దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని అన్నారు. రైతు భరోసా దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాసుబుక్ జిరాక్స్, బ్యాంకు ఖాతా, రైతు భరోసా దరఖాస్తు పత్రాలను సంబందిత ఏఈఓకు గాని, మండల కార్యాలయంలో గాని సమర్పించాలని అన్నారు. రైతు భరోసా కోసం కట్ ఆఫ్ తేది జూన్ 15, దరఖాస్తులకు స్వీకరణకు జులై 15 చివరి తేది అని తెలిపారు.

## ఘట్‌కేసర్‌లో వ్యక్తి అదృశ్యం

**ఘట్‌కేసర్, జూన్ 26, ప్రభాతవార్త:** స్కూల్ ఫీజుల కోసం డబ్బులు తీసుకురావడానికి వెళ్లిన ఓవ్యక్తి కనిపించకుండా పోయిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఎదులాబాద్ రోడ్డు యాదాద్రి రెసిడెన్సీలో ఉంటున్న కాంపల్లి హేమంత్‌కుమార్ (46) ఈనెల 13వ తేదీ నుంచి కనిపించకుండా పోయాడు. పిల్లల స్కూల్ ఫీజుల కోసం డబ్బులు సర్దడానికి వెళ్తున్నాని 13న ఉదయం 9:30 గంటల సమయంలో ఇంట్లో చెప్పి బయటకు వెళ్లిన హేమంత్‌కుమార్ ఇప్పటి వరకు తిరిగి రాకపోవడంతో ఫోన్ చేయగా నాట్ రీచబుల్ వస్తుందని కుటుంబసభ్యులు అంతటా వెతికినా బంధువులను విచారించినా ఆయన ఆచూకి లభించలేదు. గతంలో కూడా అతను ఎవరికి చెప్పకుండా రెండుసార్లు ఇలాగే ఇల్లు వదిలి వెళ్లి కొన్ని రోజుల తర్వాత తిరిగి వచ్చారని ఆమయంలో కూడా మిస్సింగ్ కేసు నమోదు అయిందని తెలిపారు. తన భర్తను వెతికి పట్టుకోవాలని హేమంత్‌కుమార్ భార్య కాంపల్లి మాధవి ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. హేమంత్‌కుమార్ ఎత్తు 5.6 అడుగులు, నల్లగా ఉంటాడని, అదృశ్యమైన సమయంలో చాక్లెట్ రంగు చొక్కా, ఆకుపచ్చ రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని పేర్కొన్నారు. ఈమేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని హేమంత్‌కుమార్ సమాచారం లభించినచో పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఘట్‌కేసర్ ఎస్ఐ ఎ.శేఖర్ తెలిపారు.



**హేమంత్‌కుమార్**